## ఎన్నికల విధులకు సిద్ధంగా ఉండాలి : ఎస్పీ

సూర్యాపేటసిటీ, అక్టోబర్ 6 : త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. జిల్లాలో చేపట్టాల్సిన వ్యూహాలు, ముందస్తు ప్రణాళిక చర్యలపై శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సూర్యాపేట సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళిని అమలు చేస్తూ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం పటిష్టమైన భద్రతను కల్పించడం పోలీస్ ముఖ్య విధి అన్నారు. ఇందు కోసం సిబ్బంది గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక ప్రకారం పని చేయాలని, అక్రమ రవాణాను నిరోధించడం కోసం పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ మద్యం, నార్కోటిక్ పదార్థాలు, గుడుంబా, రశీదులు లేనటువంటి విలువైన ఆభరణాలు, అక్రమ డబ్బు ఎట్టి పరిస్థితుల్లో సరఫరా జరుగకుండా రవాణా జరుగడానికి వీలు లేదన్నారు. జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ బాగా పెంచాలని వాహన తనిఖీలు పకడ్బందీగా చేయాలని సూచించారు. సమావేశంలో సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, యాంటీ నార్కోటిక్ విభాగం డీఎస్పీ స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్, ఎన్నికల సెల్ ఇన్‌స్పెక్టర్ మహేశ్, సీఐ రాజశేఖర్, అశోక్, మురారి, ఎస్‌ఐలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాజేంద్రప్రసాద్

## 10న మిర్యాలగూడకు మంత్రి కేటీఆర్

**పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**

**ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 6 : బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఈ నెల 10న మిర్యాలగూడ పర్యటనకు రానున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పట్టణంలో ఏర్పాటు చేస్తున్న హెలీ ప్యాడ్ స్థలాన్ని అధికారులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పరిశీలించారు. అలాగే వైకుంఠ ధామం, ప్రగతి నివేదిక సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. మంత్రి కేటీఆర్ పర్యటన సజావుగా కొనసాగేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఆర్డీఓ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న స్వర్ణకారులు

## స్వర్ణకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**రాష్ట్ర స్వర్ణకారుల సంఘం కార్యదర్శి మురళి | సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి స్వర్ణకారుల క్షీరాభిషేకం**

బొడ్రాయిబజార్, అక్టోబర్ 6 : రాష్ట్రంలో స్వర్ణకారుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర స్వర్ణకారు సంఘం కార్యదర్శి తొగిటి మురళి అన్నారు. స్వర్ణకారుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయ ఆవరణలో జిల్లా, పట్టణ స్వర్ణకారు సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణదాసు నరసింహాచారి, ఆకవరం భిక్షమాచారి, తాడూరి నరసింహాచారి, దేవరపల్లి లక్ష్మీనరసింహాచారి, పిన్నం రాజేంద్రప్రసాద్, జాదవ్ సంతోశ్, తంగెనపల్లి లక్ష్మణాచారి, కందుకూరి రమేశ్, బానాల నాగాచారి, చొల్లేటి శ్రీనివాసాచారి, నారాయణదాసు చందు, వరహాలు, సాయికిరణ్, కిశోర్, జానిమియా పాల్గొన్నారు.

## 11న దేశవ్యాప్త ఆందోళనలను విజయవంతం చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు**

బొడ్రాయిబజార్, అక్టోబర్ 6 : గ్రామీణ ఉపాధి హామీ చట్టం కాపాడుకుందామనే నినాదంతో అక్టోబర్ 11న దేశ వ్యాప్తంగా జరిగే ఆందోళనలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముల్కలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న వేతనాల చెల్లింపును ఆన్‌లైన్ పేమెంట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకున్నదని ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడమేనని దుయ్యబట్టారు. పని చేసిన కూలీలకు బ్యాంక్ అకౌంట్ లేకపోవడంతో వేతనాలను కేంద్ర ప్రభుత్వం వేయడం లేదన్నారు. గత సంవత్సరం చేసిన పనికి నేటి వరకు కూడా వేతనాలు చెల్లించలేదని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆఫీస్ బేరర్స్ పులుసు సత్యం, సోమపంగ జానయ్య, నారసాని వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆరె రామకృష్ణారెడ్డి, గుంజ వెంకటేశ్వర్లు, దోసపాటి భిక్షం పాల్గొన్నారు.



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న రాములు

# విద్యతోపాటు క్రీడలకు సీఎం కేసీఆర్ సమ ప్రాధాన్యం

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

**సూర్యాపేటలో స్పోర్ట్స్ స్కూల్ భవనం, స్టేడియం అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



బొడ్రాయిబజార్ : స్టేడియం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

బొడ్రాయిబజార్, అక్టోబర్ 6 : ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యమిస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం ఆవరణలో 14 ఎకరాల్లో రూ.25 కోట్లతో నిర్మించనున్న స్పోర్ట్స్ స్కూల్ భవనానికి అలాగే రూ.50 కోట్లతో చేపట్టనున్న ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత ప్రభుత్వాలు క్రీడలను తీవ్ర నిర్లక్ష్యం చేశాయన్నారు. ఇటీవల విద్యార్థుల్లో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని అందుకు కారణం ప్రధానంగా ఒత్తిడే అన్నారు. ఓటమి నుంచి గెలుపునకు నాంది పలుకాలనే క్రీడా స్ఫూర్తిని పిల్లల్లో నింపకపోవడమే అందుకు ప్రధాన కారణమన్నారు. సీఎం కేసీఆర్ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. అదే రీతిలో క్రీడలను ప్రోత్సహిస్తూ అటు విద్యకు, ఇటు క్రీడలకు రెండింటికీ సమ ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు. నూతనంగా నిర్మించనున్న స్పోర్ట్స్ స్కూల్ భవనంలో హాస్టల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్‌తో పాటు వివిధ క్రీడలకు చెందిన కోర్టులు ఉంటాయన్నారు. ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనుల్లో భాగంగా స్విమ్మింగ్ పూల్, మల్టీ పర్పస్ ఇండోర్ వాల్, అథ్లెటిక్ వాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు వసతులను సద్వినియోగం చేసుకుని ఇష్టమైన క్రీడల్లో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరు తేవాలని ఆకాంక్షించారు.

### పిల్లల బొమ్మల పుస్తకాలు ఆవిష్కరణ

బొడ్రాయిబజార్ : ప్రముఖ కార్టూనిస్టు ఆనంద్‌చే రూపొందించబడిన పిల్లల బొమ్మల పుస్తకాలు పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్టూనిస్టు ఆనంద్ రూపొందించిన పిల్లల బొమ్మల పుస్తకాలను ఆవిష్కరించి మాట్లాడారు.

### వృత్తుల ఆత్మగౌరవాన్ని పెంచేలా భవనాలు

బొడ్రాయిబజార్ : కుల వృత్తుల ఆత్మగౌరవాన్ని పెంచేలా భవనాలను నిర్మిస్తున్నట్లు మంత్రి జగదీశ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 28వ వార్డులో నిర్మించిన కుమ్మర శాలివాహన ఆత్మగౌరవ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఇవాళ అత్యధిక వరి ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తూ దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా మారిందన్నారు. నాడు వ్యవసాయంపై ఆధారపడిన వృత్తులన్నీ నాశనం కాగా నేడు వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తూ దానిపై ఆధారపడిన అన్ని వృత్తులకు ప్రభుత్వం చేయూతనిచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు చెప్పారు. ఏ వృత్తి అయినా మానవ అవసరాలు తీరుస్తుందని, ప్రతి వృత్తిని గౌరవించాల్సిందేనన్నారు. ప్రపంచానికి వంట వండుకోవడం నేర్పిన వృత్తి కుమ్మర వృత్తి అన్నారు. వారి ఆత్మగౌరవాన్ని పెంచేలా ఉండాలని నేడు శాలివాహన కుమ్మర భవనంను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం క్యాంప్ ఆఫీస్ సమీపంలో దివ్యాంగుల సంఘ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

### జిల్లా కేంద్ర గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

సూర్యాపేటటౌన్ : గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, విద్యార్థుల్లో పఠన శక్తిని పెంచేందుకు గ్రంథాలయాలు దోహద పడుతాయని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో అత్యాధునిక వసతులతో రూ.3 కోట్లతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవవానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయ కార్యదర్శి శాస్త్రీతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పాలకుల హయాంలో శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. గ్రంథాలయాలకు ప్రభుత్వం ఇస్తున్న నిధులు, మౌలిక వసతుల కల్పనతో వేలాది మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ ఉద్యోగాలు సాధిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో 23 మంది యువతీయువకులు సూర్యాపేట గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. సెంట్రల్ ఏసీతో పాటు డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని కూడా నూతన లైబ్రరీలో అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు.

### యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### –రూ.2 కోట్లతో యాదవ భవన్‌కు మంత్రి శంకుస్థాపన

చివ్వెంల : యాదవుల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. చివ్వెంల మండలం ఐలాపురం వద్ద ఖమ్మం– హైదరాబాద్ జాతీయ రహదారిపై రెండెకరాల విస్తీర్ణంలో రూ.2 కోట్లతో నిర్మించనున్న యాదవ సంక్షేమ భవన్‌కు ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌తో కలిసి మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవసరమైన ప్రేరణ ఇవ్వడానికి యాదవ సంఘ భవనం ఉపయేగపడేలా ఉండాలన్నారు. భవన నిర్మాణాన్ని ఏడాదిలో పూర్తి చేస్తామని తెలిపారు. కొంత నిధి కూడా సమకూర్చుకుని వాటి ద్వారా యాదవ కుటుంబాల్లో అవసరం ఉన్న వారికి అండగా ఉందామన్నారు. గొల్ల కుర్మలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనే ధృడ సంకల్పంతో సీఎం కేసీఆర్ 75 శాతం సబ్సీడీపై గొర్రెలు పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మంది యాదవులు ఎమ్మెల్యేలుగా అందులో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన 12 నియోజక వర్గాల్లో ఇద్దరు యాదవ ఎమ్మెల్యేలు, రాజ్యసభ సభ్యుడు ఉండడం యాదవ పక్షపాత ప్రభుత్వం బీఆర్‌ఎస్ అనడానికి నిదర్శనం అన్నారు. కార్పొరేషన్ చైర్మన్లుగా అవకాశం కల్పించి రాజకీయంగా పెద్దపీట వేశామని గుర్తు చేశారు. నమ్మకానకి మారుపేరుగా ఉన్న యాదవులు సీఎం కేసీఆర్‌కు మరోసారి అండగా నిలబడి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమాల్లో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, కలెక్టర్ వెంకట్రావ్, అదనపు ప్రియాంక, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, ఉన్నత విద్యా మండలి మాజీ సభ్యుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి, శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంత్, ప్రధాన కార్యదర్శి మల్కాజ్‌గిరి ఆనంద్, కోశాధికారి ఆమంచి రాజలింగం, ఏడుకొండల వెంకటేశం, రాచకొండ కిష్టయ్య, గుండాల గోవర్ధన్, జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి రేణుబాబు, ప్రధాన కార్యదర్శి సలిగంటి నాగయ్య, సిలివేరు నాగయ్య, వావిలాల ప్రభాకర్, ఖమ్మంపాటి శ్రీను, క్రీడల అభివృద్ధి అధికారి వెంకట్‌రెడ్డి, ఈడబ్ల్యూఐడీసీ డీఈ రమేశ్, ఏఈ ఓబులేశ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మారిపెద్ది శ్రీనివాస్, ఒలింపిక్స్ అసోసియేషన్ కన్వీనర్ నామా నర్సింహారావు, పీఈటీ మల్లేశ్, గడ్డం వెంకటేశ్వర్లు, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు రామ్‌చందర్‌గౌడ్, రంగినేని ఉపేందర్, రాంగిరి నగేశ్, కౌన్సిలర్ తాహేర్, కో–ఆప్షన్ సభ్యుడు రియాజ్, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, గ్రంథాలయ అధికారులు, యాదవ నాయకులు సుంకరబోయిన శ్రీనివాస్‌యాదవ్, దావుల వీరప్రసాద్‌యాదవ్, జటంగి వెంకటేశ్వర్లుయాదవ్, మద్ది శ్రీనివాస్‌యాదవ్, వసంత సత్యనారాయణ పిళ్లై, శీలం సైదులుయాదవ్, పచ్చిపాల అనీల్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 6 : అఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా సూర్యాపేట పట్టణానికి చెందిన ఎడెల్లి శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ నెల 3న నేరేడుచర్లలో జరిగిన ఏఐవైఎఫ్ సూర్యాపేట ద్వితీయ జిల్లా మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.దర్మేంద్ర నియామకం చేశారు.

**WANTED TRAINED TEACHERS**

1) To take IIT & NEET Foundation/Olympiad classes from class VI to X in Mathematics, Physics, Chemistry, and Biology.
**Remuneration :** Best in industry.
2) Trained Pre Primary, Primary & High School teachers for **Hindi, Telugu, Science, Social Studies, English, Art & Craft, and P.E.T.(Primary)**
3) **Dance and Vocal Music.**

Apply on or before **14th October, 2023** in person with Hand written application, mobile Number with latest Passport size Photograph along with all the Photostat copies of testimonials.
**Mode of Selection:** Written Test, Demo Class and Interview.

Correspondent :
**THE NALGONDA PUBLIC SCHOOL**
(Affiliated to CBSE, New Delhi)
# 6-2-907, Meerbagh Colony, Hyderabad Road, Nalgonda (T.S.)-508001.
Phone No. 08682 - 224784, Mobile No. 8309824107
Email: tnpsdes@gmail.com